# మూన్నాళ్ళ ముచ్చటకు

మూన్నాళ్ళ ముచ్చటకు

మురిసేవు తుళ్ళేవు

ముందుగతి కానవే చిలుకా

రామచిలుకా !     || మూ ||

ఏనాడొ ఏ తీరొ

ఎవరు చెప్పాగలరు?

ముందుగతి కానవే చిలుకా

రామచిలుకా !     || మూ ||

ఊరికీ ఉత్తరాన

ఊడలా చెట్లలోనా

ఉండాది నీ యిల్లు - చిలుకా

రామచిలుకా !     || మూ ||

యీ యిల్లు యీ దొడ్డి
యిల్లాలు పిల్లలూ
ఏది శాశ్వతమమ్మ - చిలుకా
రామచిలుకా ! || మూ ||

శత్రులే పుత్రులూ
రుణపోళ్ళు చుట్టాలు
భార్య మెడకూ లంకె - చిలుకా
రామచిలుకా ! || మూ ||

నీ మేలు నీ మంచి
నీ వరము కానుకో
నీకు ఎవ్వరులేరు - చిలుకా
రామచిలుకా ! || మూ ||

యిల్లు యిల్లన్నావు
యిల్లు నాదన్నావు
యింటిలో ఏముంది - చిలుకా
రామచిలుకా ! || మూ ||

కట్టులే సుట్టాలు

బట్టలే బంధువులు

పై బట్ట రాముడే -  చిలుకా

రామచిలుకా !     || ము ||